క్లుప్తంగా

ఘనంగా అక్కులమ్మతల్లి తీర్థం



అక్కులమ్మతల్లిని దర్శించుకొన్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్, నాయకులు

పరవాడ: స్థానిక సినిమాహాలు కూడలిలో కొలువుదీరిన సిరపరపు వారి ఆరాధ్యదైవం శ్రీ అక్కులమ్మతల్లి తీర్థమహోత్సవాన్ని భక్తులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వేకువ జాము నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అమ్మవారికి పూజలు నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

విద్యార్థులకు బహుమతుల అందజేత

పరవాడ: రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో రియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఆట పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలకు పరవాడ ఎస్ఐ ఎస్.సురేష్, ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ భక్షి, రాంకీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవీఎస్ రావు, రియా ఫౌండేషన్ ప్రతినిధి ఎం.డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీకి వినతి

పరవాడ: నాయుడుపాలెం శివారు గ్రామాలైన కోరంగివానిపాలెం, గండివారి వీధి, గొల్లపేట, దండినాయుడుగారి గ్రామం, మంగప్పయ్యగారి గ్రామ ప్రజలకు జనవరి నెల నిత్యవసర సరకులను వెంటనే పంపిణీ చేయాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ కె.వరలక్ష్మి సీతారామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దారు పి.కనకారావును కలసి వినతిపత్రం అందజేశారు. ఆయా గ్రామాల్లో సుమారు 136 రేషన్ కార్డులకు రైస్, సరకులు అందవలసి ఉందన్నారు. దీనిపై సివిల్ సప్లైస్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు.

అప్పన్నకు విశేషంగా సహస్రనామార్చన

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి శుక్రవారం సహస్రనామార్చనని విశేషంగా నిర్వహించారు. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను వేంజింపచేశారు. 1001 నామాలతో స్వామికి అర్చన చేశారు. విశేషంగా హారతులు అందజేశారు. పూజలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.

వెంకన్నకు పంచామృతాభిషేకం



వేంకటేశ్వరస్వామికి అభిషేకాలు చేస్తున్న అర్చకుడు

పెందుర్తి: వెంకటాద్రిపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి సుప్రభాతసేవ అనంతరం విశేష పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

కోడిపందెం శిబిరంపై పోలీసుల దాడి

పరవాడ: మండలంలో భర్నికం శివారు కట్టవానిపాలెంలో శుక్రవారం కోడి పందాలు శిబిరంపై పరవాడ పోలీసులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో రెండు కోడి పుంజులు, రూ.5 వేలు నగదు స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్.సురేష్ చెప్పారు.

5 మద్యం సీసాలు స్వాధీనం

పరవాడ : మండలంలోని తానాం గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు సాగిస్తున్న ఫాన్ షాపుపై పరవాడ పోలీసులు శుక్రవారం దాడి చేసి 5 అక్రమ మద్యం సీసాలను(180 ఎంఎల్) స్వాధీనం చేసుకున్నారు. మద్యం అమ్మకాలు సాగిస్తున్న ఎస్.ఉమామహేశ్వరరావుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ జి.తేజేశ్వరరావు చెప్పారు.

మురిసిన మువ్వన్నెల పతాక

వాడవాడలా ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

పరవాడ : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో భిన్న మతాలు, సంస్కృతులు, అనేక ఆచారాలు ఉన్నప్పటికీ ప్రజలంతా కలిసి మెలసి సోదరభావంతో మెలుగుతున్నారంటే అది రాజ్యాంగం గొప్పదనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు పి.ఎస్.రాజు, ఎంపీడీవో వి.హేమసుందర్రావు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

• స్థానిక పోలీస్ ఠాణాలో సీఐ ఎస్.బాలసూర్యారావు గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు జి.తేజేశ్వరరావు, ఎస్.సురేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

• సింహాద్రి ఎన్టీపీసీ సాధన క్రీడా మైదానంలో ప్రాజెక్టు హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ బలగాలు ప్రదర్శించిన రిథమిక్ ప్లాటూన్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ప్రాజెక్టు హెడ్ సిన్హా మాట్లాడుతూ సమరయోధుల కృషిని కొనియాడారు. ఉద్యోగులకు జీఎం మెమోరియస్ అవార్డులు అందించారు. బాల భారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ ఉన్నతాధికారులు, దీపిక లేడీస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

• జేఎన్ ఫార్మాసిటీలో గణతంత్ర దినోవ్సవ వేడుకలను రాంకీ కమర్షియల్ హబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఎండీ డాక్టర్ పి.పి.లాల్‌కృష్ణ తివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకల్లో రాంకీ డీజీఎం గిరిధర్‌రావు భక్షి, సునీల్ దేవ్ జోష్, నాగేశ్వరరావు, రాఘవరెడ్డి, సెంథిల్ కుమార్, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

• పరవాడ మండల ప్రజలకు ఉత్తమ సేవలందిస్తున్నందుకు స్థానిక ఎంపీడీవో వి.హేమసుందర్రావు, తహసీల్దారు పి.కనకారావులకు ఉత్తమ అవార్డులు లభించాయి. కలెక్టరు రవి పటాన్‌శెట్టి వారికి అవార్డులు అందజేసి ప్రశంసించారు.

• పరవాడ మండలంలో పరవాడ, నాయుడుపాలెం, భర్నికం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఉత్తమ అవార్డులను కలెక్టరు రవిపటాన్‌శెట్టి అందజేశారు.

• పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్య్ర పోరాట యోధుల వేషధారణతో దేశభక్తి గీతాలు ఆలపించారు. వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: భారత గణతంత్ర వేడుకలు నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల పతాక రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల కార్యాలయాలు, పాఠశాలల్లో రిపబ్లిక్ వేడుకలు కనులపండువగా జరిగాయి.



పెందుర్తి ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా వందనంలో పాల్గొన్న ఎంపీపీ నాగమణి, అధికారులు, ప్రజాప్రతినిధులు



పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జెండావందనం చేస్తున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు

• పెందుర్తిలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ మధుపాడ నాగమణి జాతీయ జెండా ఆవిష్కరించి, వందనం చేశారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాల వేసి అంజలి ఘటించారు. ఎంపీడీవో కె.వసంత, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

• తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు శ్యాం ప్రసాద్, రెవెన్యూ అధికారులు జెండా ఆవిష్కరించారు.

• పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ జెండా వందనం చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, సుజాతనగర్‌లోని రవీంద్రభారతి, పెందుర్తిలోని భాష్యం, లిటిల్‌ఫ్లవర్స్, శ్రీచైతన్య, పురుషోత్తపురంలోని మహతి పాఠశాలల్లో గణతంత్ర దిన వేడుకలు జరిగాయి. విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్యాలతో ఆకట్టుకున్నారు.

• మండలంలోని గొరపల్లి, సరిపల్లి, గరమ్మపాలెం, చింతలగ్రహారం, రాంపురం, పెదగాడి, పినగాడి, చింతగట్ల, జెర్రిపోతులపాలెం, రాజయ్యపేట, ఎస్ఆర్ పురం, జుత్తాడ, అక్కిరెడ్డిపాలెం, జంగాలపాలెం, చినముషిడివాడ, పురుషోత్తపురం ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు.

• శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

• వేపగుంటలోని జీవీఎంసీ జోన్-8 కార్యాలయం ఆవరణలో జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు, అధికారులు జెండా ఎగరవేశారు.

• జీవీఎంసీ 95వ వార్డులోని పలు కాలనీల్లో కార్పొరేటర్ ముమ్మన దేముడు జెండావందనం చేశారు.

• చినముషిడివాడలోని రైల్ విహార్ కాలనీలో కాలనీవాసులు రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

• పురుషోత్తపురంలోని కంఫర్ట్ హోమ్స్ గేటెడ్ కమ్యునిటీలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



సుజాతనగర్ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో భారతదేశం ఆకారంలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు



పెందుర్తి భాష్యం పాఠశాలలో విద్యార్థుల నృత్య ప్రదర్శన

• పెందుర్తి శాఖా గ్రంథాలయంలో కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు జెండావందనం చేశారు. గ్రంథాలయాధికారి సూర్యకళ, సీనియర్ నేత దాడి రమణ చిట్టి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

• సుజాతనగర్ కమ్యునిటీ భవనం వద్ద గణతంత్ర దినోత్సవాన్ని వేడుకగా జరిపారు.

సింహాచలం : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం 93,98వ వార్డుల పరిధిలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. అడవివరం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆవరణలో మువ్వన్నెల జాతీయ పతాకాన్ని అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి ఆవిష్కరించారు. విద్యార్థులకు చాక్లెట్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు బంటుబిల్లి మహేష్, డైరెక్టర్లు బోర ప్రసాద్, కె.గురునాథ్, మజ్జి ధర్మా, పాలూరి సూరిబాబు, లందర మణ, గేదెల మురళీకృష్ణ, ఉద్యోగులు పాల్గొన్నారు.



పురుషోత్తపురంజెండా వందనం చేస్తున్న ప్రతినిధులు

• అడవివరంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, పాత అడవివరం, విజినిగిరిపాలెం, గోశాల లేఅవుట్, అడవివరం జంక్షన్‌లో ఉన్న మండల పరిషత్ హైస్కూల్లో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు.

• అడవివరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మువ్వన్నెల జాతీయ పతాకాన్ని డిప్యూటీ సివిల్ సర్జన్లు నాయక్, రామిరెడ్డి ఆవిష్కరించారు.

• సింహాచలంలోని మహాత్మా జ్యోతీబాపూలే ఏపీ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ సత్యారావు మువ్వన్నెల జాతీయ జెండా ఆవిష్కరించారు.

• 98వవార్డు పరిధి సింహపురికాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని జరిగాయి.కాలనీలోని పార్కు వద్ద మువ్వన్నెల జాతీయ జెండా ఆవిష్కరించారు.

• 93వవార్డు పరిధి నాయుడుతోటలో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



పరవాడ పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ బాలసూర్యారావు

కార్యక్రమంలో వైద్యులు రవీంద్ర, శిరీష, సువర్ణ, సీత, డిప్యూటీ జనరల్ మేనేజర్లు కె.బంగార్రాజు, రమేష్‌కుమార్, ఎస్.ఎల్.కె.శాస్త్రి, పద్మావతి, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పన్న దేవస్థానంలో..

సింహాచలం: 75వ గణతంత్ర దినోత్సవాన్ని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కొండ దిగువ దేవస్థానం కార్యాలయం వద్ద మువ్వన్నెల జాతీయ పతాకాన్ని దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ఆవిష్కరించారు. గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జ్ఞాపికల బహూకరణ

దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న 66మంది పర్మినెంట్ వైదికులు, సిబ్బంది, అవుట్ సోర్సింగ్, శానిటేషన్ సిబ్బందికి స్వామివారి ప్రశంసా జ్ఞాపికలను అందజేశారు. దేవస్థానంలో జరిగే పలు ఉత్సవాల్లో స్వచ్ఛందంగా భక్తులకు సేవలందిస్తున్న 103 స్వచ్ఛంద సంస్థలకు, ట్రస్ట్‌లకు కూడా జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు, దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల మరియు వేద పాఠశాల విద్యార్థులు మిఠాయిలు అందజేశారు.

అలరించిన ప్రదర్శనలు

వేదికపై దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థినులు ఆలపించిన దేశభక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. నృత్యాలు అలరించాయి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామలక్ష్మి, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినేష్‌రాజ్, దళమంతుల రామలక్ష్మి, పెనుమత్స శ్రీదేవివర్మ, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, ఏఈవోలు రమణమూర్తి, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం : సబ్బవరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మహాత్మ గాంధీ విగ్రహానికి ఎంపీడీవో రమేష్ నాయుడు, ఎంపీపీ బోకం సూర్యకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.సత్యనారాయణ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్, వైఎస్సార్ సీపీ నాయకులు బోకం రామునాయుడు, కోటాన రాము, ఎంపీటీసీ సభ్యుడు బైలపూడి దేముడుబాబు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు యడ్ల నాయుడు, నాయకులు యర్రంశెట్టి రాము, సబ్బవరపు సత్యనారాయణ, గోర్లి నూకరాజు పాల్గొన్నారు.

• సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డి.లక్ష్మీనారాయణ జాతీయ పతాకం అవిష్కరించారు. అదనపు ఎస్ఐ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో భారత్ అభివృద్ధి

సబ్బవరం: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో ఘనతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డి.సూర్యప్రకాశరావు జాతీయజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం శాస్త్ర సాంకేతిక, విజ్ఞాన రంగాల్లో విశేషంగా అభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ నందినితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్



జీవీఎంసీ జోన్-8 కార్యాలయంలో...



శంకర్ ఫౌండేషన్‌లో..



జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ



అడవివరం కోఆపరేటివ్ సొసైటీలో..



సింహాచలంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి



95వ వార్డులో జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ దేముడు



మాట్లాడుతున్న వీసీ సూర్యప్రకాశరావు



వేదికపై దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శన



సబ్బవరంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో రమేష్ నాయుడు

బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణ అధికారులకు అవార్డులు



ప్రశంసా అవార్డులు అందుకున్న జోన్-8 ఉద్యోగులతో జెడ్సీ మల్లయ్యనాయుడు

సింహాచలం : అడవివరంలోని పాత గోశాల నుంచి పాత అడవివరంకు జరగనున్న బీఆర్‌టీఎస్ రోడ్డు వెడల్పు ప్రక్రియలో ప్రతిభ కనబరిచిన జీవిఎంసీ జోన్-8 జీవీఎంసీ ఉద్యోగులకు గణతంత్ర వేడుకల్లో ప్రశంసా అవార్డులు అందజేశారు. జీవీఎంసీ జోన్-8టౌన్ ప్లానింగ్ అధికారి తేజేశ్వరరావు, టౌన్ సర్వేరు అప్పన్న, ప్రణాళిక కార్యదర్శులకు కమిషనర్ సాయికాంత్ వర్మ ప్రశంసా అవార్డులు అందజేశారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

పరవాడ : స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కించారపు సన్యాసిదొర (36) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడని పరవాడ సీఐ ఎస్.బాలసూర్యారావు చెప్పారు. పాడేరు జిల్లా పెదబయలు మండలం మండిబ గ్రామానికి చెందిన కించారపు సన్యాసిదొర తన స్వగ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై పరవాడ పోలీసు స్టేషన్‌లో విధులకు హాజరు కావడానికి వస్తున్నారు. మార్గమధ్యలో గుండెలో నొప్పి వస్తున్నట్లు గ్రహించిన సన్యాసిదొర వడ్డాది మాడుగుల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స కోసం చేరారు. అక్కడ వైద్య సేవలు పొందుతూ మరణించారని సీఐ చెప్పారు. సదరు విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు. దివంగత సన్యాసిదొర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

ఉత్తమ అధికారులకు పురస్కారాలు







తహసీల్దార్ సత్యనారాయణకు జ్ఞాపకతో పాటు ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న కలెక్టర్ రవి పట్టన్ శెట్టి , ఎంపీడీవో రమేష్ నాయుడు, జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షులు త్రినాథ రామకాసు

సబ్బవరం: మండలంలోని పలు శాఖల అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు లభించాయి. శుక్రవారం జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పట్టన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ జాహ్నవి చేతుల మీదుగా అధికారులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిలో తహసీల్దార్ బి. సత్యనారాయణ, ఎంపీడీవో బి రమేష్ నాయుడు, జిల్లా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు ఎస్. టి. రామకాసు, ఏఎస్ఓ రమాదేవి, మండల సర్వేయర్ కె.శ్రీనివాస రావు, సబ్బవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్ ఎన్ చక్రవర్తి, పీవోపీఆర్ డి మహేష్,అసకపల్లి విలేజ్ సర్వేయర్ కనకరాజు, సీడీపీఓ లలిత కుమారి,సీఎస్ డిటి లీలా కుమారి, పంచాయతీ కార్యదర్శి లతా కుమారి తదితరులు ఉన్నారు.



సింహాచలం దేవస్థానం సూపరింటెండెంట్ ఎస్‌టీపీవీ రాజ్యలక్ష్మి

సింహాచలం : నగరంలో శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఈవో ఎస్. శ్రీనివాసమూర్తి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. అలాగే దేవస్థానం సూపరింటిండెంట్ ఎస్‌టీపీవీ రాజ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ వి.అప్పలరాజు, రికార్డు అసిస్టెంట్ అల్లు గౌతమ్ ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున, పోలీస్ కమిషనర్ రవిశంకర్ చేతులమీదగా పురస్కారాలు అందుకున్నారు.

80 మెట్రిక్ టన్నుల సరకు రవాణా లక్ష్యం

సీతంపేట: విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 80 మెట్రిక్ టన్నుల సరకు రవాణాకు చేరుకుంటున్నట్లు చెప్పారు. 2027 నాటికి 100 మెట్రిక్ టన్నుల సరకు రవాణా చేస్తామని తెలిపారు. పోర్టు అథారిటీ.. ఎన్‌హెచ్ఏఐ, రైల్వేస్‌తో కలిసి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.300 కోట్లకు పైగా వెచ్చిస్తోందన్నారు. ఉద్యోగులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు

ఘనంగా పరసలు

సబ్బవరం: అమృతపురంలో దుర్గమాంబ, ఎల్లుప్పి గ్రామంలో సీతారాముల పరసలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి భక్తులు ఆలయాలను దర్శించుకుని పూజలు చేశారు. పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం చిడతల భజనలు, తప్పెటగుళ్లు, మేళతాళాల మధ్య తీర్థాలు సందడిగా సాగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు బైలపూడి గౌరీ, ఉగ్గిన దేముడమ్మ, ఎంపీటీసీ సభ్యుడు శింగంపల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బైలపూడి రామారావు, పాపాన ఎల్లాజీ, ఉగ్గిన గంగునాయుడు, తదితరులు పాల్గొన్నారు.



అమృతపురంలో దుర్గమాంబ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు